Regd. No. H/NL 18

విడిప్రతి 40 పైసలు

శుక్రవారం 6-9-74

'ఆల్‌విటాల్'
నరముల పటుత్వము, రక్తపుష్టి
జీర్ణశక్తి కలిగించి నూతనతేజస్సు
నొసంగును.
220 మి. లీ. రూ 6-50 లు
450 మి. లీ. రూ 12-00 లు
అన్ని మందులషాపులలోను దొరకును
కోరినవారికి శేటలాగు ఉచితం.
వి. యస్. ఫార్మా
రాయాజీవీధి, నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 36

పవర్ కెపాసిటర్సు
'సాట్రో'- పెట్రోల్ సేవర్,
'ఇలోడిన్'- ఆటోమాటిక్ హెడ్‌లైటు
డిప్పర్, సింగిల్ ఫేసింగ్ ప్రివెంటర్స్,
ఓల్టేజి స్టెబిలైజర్సు, వైండింగ్ వైర్సు,
మరియు ఇండస్ట్రియల్ ఎలెక్ట్రికల్
ఎక్విప్‌మెంట్సు మా వద్ద కలవు.
వెబర్ ఎలక్ట్రిక్ ప్ర. లి.,
కన్సల్టింగ్ ఇంజనీర్స్
జిల్లా కోర్టు యెదుట - నెల్లూరు-3.

# ప్రమాణ స్వీకారం ఎవరిది ముందో!

# కొత్తమంత్రులు- కొత్తగవర్నరు

( మా హైదరాబాదు విలేఖరి )

జరగాల్సిన మంత్రివర్గ విస్తరణ వాయిదా పడింది. శాసనసభ్యులు ఎవరి మట్టుకు వాళ్ళు ఇళ్ళకు చేరారు. రాజధానిలో రాజకీయసంచలనం పూర్తిగా చప్పబడింది. దానికితోడు ముఖ్యమంత్రితోసహా చాలా మంది మంత్రులు జిల్లాలపై పడ్డారు. అనారోగ్య కారణాలచేత ఏ బసిరెడ్డివంటి మంత్రో మినహాయిస్తే రాజధానిలో యీ వారం ప్రారంభంలో మంత్రులు ఎవరూ లేరు.

పర్యటనలు అన్నతర్వాత మంత్రులు వాగ్దానాలు చేయకమానరు; ఉపన్యాసాలు ఇవ్వకతప్పదు. ఎక్కడికి వెళితే అక్కడి సమస్యలు ప్రస్తావన తప్పదు. ప్రభుత్వం తన బడ్జెటులో, పాలసీ ప్రకటనలలో ప్రతి ప్రాంతానికి ఆయా శాఖలకు సంబంధించి నిర్ణయాలుంటాయి. రాజధానిలో వాటినిగురించి పట్టించుకొనేవారుండరు. మంత్రుల పర్యటనలలో మరి స్థానిక సమస్యలమీద ప్రభుత్వ వైఖరి, చర్యలు ప్రస్తావించడం, దానికి పెద్ద ప్రచారం, పత్రికలలోవార్తలు ప్రచురించడం సామాన్యంగా జరిగే కార్యక్రమం. ఒకవూళ్ళో, అచ్చుపట్ల రెండులక్షల రూపాయలు ఖర్చుచేసి మంచినీళ్ళసరఫరా పథకం వస్తుందంటే ఎంతో సంబరం. అదివస్తుందో అవుతుందోకాదో మంత్రిగారి అందనాలే. ఎందుకంటే యిలాగ వాగ్దానాలు చేసిన కార్యక్రమాలు నీటిమీద వ్రాసినట్లు కాకపోయినా గోడమీద వ్రాసినట్లు మిగులుతాయి.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకే ఆ పరిస్థితి వచ్చేట్లుంది. కమ్యూనిస్టు నాయకులు తెచ్చిన వర్తమానమిది. కాని పరిశ్రమల మంత్రి బసిరెడ్డి యీ విషయంలో కేంద్ర నాయకులతో దర్యాప్తు చేస్తామన్నారు; ఈ వార్తలో నిజం ఉండిఉండ దన్నారు. ఏమయినా ప్రధాన మంత్రి చేత శంకుస్థాపన చేయించిన భారీ ప్రాజెక్టుకే యీ గతి పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వంలో ఒక ఛోటా మంత్రి చేసిన వాగ్దానాలు, పాతిన పునాదిరాళ్ళు అమలుకాకపోతే వింత ఏముంటుంది? విశాఖ ఫ్యాక్టరీ రావడానికి పదేళ్ళ కనీసం, పదిహేనేళ్ళ సామాన్యంగా పడుతుంది. ఆర్థిక దుస్థితివస్తే కొన్ని కోట్ల రూపాయలు విలువచేసే ఫ్యాక్టరీ నాకళ్ళ ముందే నిర్మాణం కావాలంటే వస్తుందా?

మంత్రులు, శాసనసభ్యులు రాజధాని వదిలిపెడితే రాజకీయాలు కాంగ్రెసు సంస్థలో అంతర్గతమై పోయాయి. ఢిల్లీ నుండి వస్తూనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు దిరుమాచనేని వెంకట నారాయణ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుల జాబితా ప్రకటించారు. దానిమీద అసలు సంచలనమేలేదు; మంచికన్నవాళ్ళుగాని, విమర్శించిన వాళ్ళుగాని లేకపోయారు. కేంద్రంలో రెండు జిల్లాలకు సంబంధించిన పేర్లు మార్చాలనుకూడాను. ఈ వారంలో జిల్లా కాంగ్రెసు సంఘాలను విశాల ప్రాతిపదికపై నిర్మించడానికి ఈ జిల్లా కాంగ్రెసు నేతల సమావేశంకూడా జరగబోతోంది.

అయినా మంత్రివర్గ విస్తరణ మోజులో దానిని పట్టించుకునేవారే కనపడడంలేదు. సెప్టెంబరు 6వ తేదీ మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి ఢిల్లీవెళ్ళి మంత్రుల

—కొరవ 7 వ పేజీలో

నమ్మకకు, నాణ్యతకు, ఎక్కువ మైలేజికి

## నెల్లూరు రిట్రేడింగ్ కంపెనీ

ఫ్యాక్టరీ:

పాలిటెక్నిక్ ఎదురుగా - నెల్లూరు

ఫోన్: కోవూరు 94.

## షోరూమ్

కె. వి. ఆర్. ప్రక్కన

పొగతోట - నెల్లూరు.

మేనేజింగ్ పార్టనర్: కాటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎం. పి.

రిట్రేడింగులో పేరుగాంచిన అనమలై రిట్రేడింగ్ కార్పొరేషన్‌వారి సహకారముతో అధునాతనమైన పరికరములతో నిర్మింపబడినది మా ఫ్యాక్టరీ. మేముచేసిన టైర్లకు నూటికి నూరుపాళ్ళు గ్యారంటీ యివ్వగలము.

# బొగ్గుపులుసు గాలి

బొగ్గుపులుసు గాలిని నేను
మనిషికీ మనిషికీ మధ్య
కని కనపడని
ఎడబాటు చిరుమంటల్ని ఆర్పే
బొగ్గుపులుసు గాలిని నేను

సొనలు విప్పుల్లో మెసిలే
కొన వెర్రి నిర్లక్ష్యం
నాకు సర్తే
పెదవి విరుపుల్లో
కదిలే అపహాస్యపు
వికృత రేఖ
నే నెరిగిందే

మనసుల్లోపలి
మలిన కాంక్షన
మెదళ్లోపల
దిమదిమలాడుతూ-లేస్తున్న
చిదరింపుల పెనుమంటలమీద
ప్రచండంగా కురుస్తున్నాను నేను
ప్రళయ నర్తనం చేస్తున్నాను.

అగ్నిమంటల వెనకాతున్న
అసలైన కథ ఒకటే ఒకటి
మనిషికీ మనిషికీ మధ్య
దయ్యంలా అసూయను పెంచే
మలినకథ
సృష్టికంతా ఒకటే ఒకటి

డాక్టర్
నాయని కృష్ణకుమారి

గుండె గుండెకూమధ్య
గడియలు బిగించిన తలుపుల్లాంటి
తలపుల వింతకథ
అదెక్కడైనా ఒకటే ఒకటి

అది రగులుతుంది
రవరవలు వదరిస్తూ
రాజుకుంటుంది
మంటల్ని రగిలించడం తెలిసినచోట

మానవత్వం మసిబారడం
అమానుషపు వేదిక

మాత్సర్యం నేర్చుకుంటున్న
పంచవన్నెల రామచిలుకలు
ఏ పేరుపెట్టి పిలిస్తేనేం
నాలుకను కరిచి బొబ్బలెక్కించే
కారుసున్నపు నీటినైనా
స్వచ్ఛంగా పాలలామార్చగలిగిన
బొగ్గుపులుసు గాలినే నేను.
మంటల్ని ఆర్పుతాను నేను
పెనుమంటల పోరాటంలో
పెద్దపాత్రే ఉందినాకు

మనిషికీ మనిషికీ మధ్య
మిడిసిలేచే
కష్టేరని మనసు మంటల్ని
చప్పగా చల్లారుస్తాను నేను!

---

## గూడూరు "రోలసం"

# సంప్రదాయ ధోరణిలో సాహిత్యపంచమి

ఒక్కోసారి-ఏ ప్రత్యేకమూ లేకుండానే-అనుకోకుండా సారస్వత సభల విశేషాలు ముచ్చటించుకోవడంలో అనివార్యమైన ఆలస్యం జరుగుతుంటుంది. ఈసారి గూడూరు 'రోలసం' వారి 'సాహిత్య పంచమి' విషయంలోనూ అట్లానే జరిగింది. ఐతే సాహిత్య సభలకు సంబంధించి 'రిపోర్టింగ్' కాస్త ఆలస్యమైనా వచ్చే ఇబ్బంది అంతగా వుండదు. ఎందువల్ల నంటే-అందులో 'న్యూస్'గా మురిగిపోయేది, అరిగిపోయేది అంటూ ఏమీ వుండదుకదా? పోతే సాహిత్య విషయాల పట్ల ఆసక్తి, అభిరుచివున్న పాఠకుడు అందులోని సారాన్ని గ్రహించాలనుకుంటాడేగాని సకాలమా, అకాలమా అన్నది అప్రధానం.

ఐతే ఒక్కొక్కతడవ మరీ ఆలస్యమై పోతే ఉత్సాహం చచ్చిపోతుంది. ఆమధ్య నెల్లూరులో 'నర్తన' వారు ఎడాపెడా లేకుండా వారంరోజులు కురిపించిన సాహిత్య కుంభవృష్టిలో మా పాఠకుల్ని తలమునకలుగా తడపలేక పోవడానికి కారణం అదే. పైగా ఒకటిరెండు రోజుల సభలైతే ఆ విశేషాలు సర్వసమగ్రంగా చెప్పుకునే అవకాశముంటుంది. గుక్క తిప్పుకోకుండా వారంరోజులు-రోజుకు రెండేసి ఉపన్యాసాలచొప్పున-ఏర్పాటు చేస్తే, ఫలానా వారు అధ్యక్షించారు, ఫలానావారు సన్మానమందుకున్నారు. ఫలానాయన వందనసమర్పణ చేశారు-అన్లాంటి నిస్సారపు రిపోర్టింగే మిగుల్తుంది. అందువల్ల మాకూ తృప్తివుండదు; మీకూ ప్రయోజనం వుండదు.

గూడూరు'రోలసం'కూడా ఇందుకుమించు అంతే! ఈ త్రివేణీ సంగమం (రోటరీ, లయన్స్, సంస్కృతీ సమ్మేళనాల కలగా పులగపు మేళవింపు) పుణ్యమా అని సంవత్సరానికొక్కసారైనా గూడూరికి సాహిత్యవాసనలంటుతున్నాయి. గట్టిలో మెల్లగా ఈ మేలు దాచుకోవచ్చుగాని,

మా విలేఖరి

సదరు కార్యక్రమాలనే ఇంకాస్త విస్తరించి, ఏ నెలకో రెండు నెలలకో క్రమంగా ఒక్కొక్కసభ పెడితే, ఏడాది పొడవునా ఈ సారస్వత సౌరభం పరివ్యాప్తం చేసినట్టుంటుందికదా?


సరే-జరుగుతుంది. ఈ సంవత్సరం 'రోలసం' ప్రత్యేకత-ఆ అయిదు రోజుల సభా నిర్వహణ బృహద్భారాన్ని మోసు దానికి సదరు మూడు సంస్థల ఉనికి చాలవన్నట్టు, మరొక మూడు-వి. ఆర్. క్లబ్, కాస్మాపాలిటన్ క్లబ్, ఆంధ్ర మహిళా మండలి-సంస్థలు తమ భుజాలు కలిపాయి. వెరసి ఆరుసంస్థలు ఐదు రోజులు-ఆగస్టు 16 నుండి 20 దాకా-నిర్వహించిన సాహిత్యసభలే సాహిత్య పంచమి!

సదరు పంచమికి ముందు-ఆగస్టు 15 తేదీ-సంస్కృతీసమ్మేళనం ఒక్కటే (పాపం!). ఆంధ్ర మహిళా మండలి ఆవరణంలో పెద్దన జయంతి జరిపింది. పొన్నలూరు వీరరాఘవరెడ్డి, కోటారెడ్డి గారలు ఏటా జరుపుతున్న జయంతి ఇది. ఈసారి పద్మశ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులను సన్మానించారు. శ్రీ స్వయంపాకుల వెంకటసుబ్రహ్మణ్యశర్మ అధ్యక్షించారు. పెద్దనకు ఆర్. ఎల్. రెడ్డికి అంకితమిచ్చినా తెలియదుగాని, ఆదేసభలో-సందర్భో సమారాధనగా-ఆర్. ఎల్. రెడ్డికి షష్టిపూర్తి సన్మానం కూడా జరిపేశారు. శ్రీ ముదివర్తి కొండమాచార్యులు సన్మాన పత్రికను పద్యాల్లో పుష్పాంజలిగా చదివించారు.

పుట్టపర్తివారు పెద్దన కవితావైభవం; అలనాటి ప్రభువుల ప్రతిభ రసజ్ఞత; సాంఘిక రాజకీయ మతాది వాతావరణ పరిస్థితులనుహార్ద్యస్ఫూర్తి పూర్వకంగా ఉపన్యసించారు.

"పెద్దనామాత్యుడు రాయలవారి ఆదరణంతో పెద్దిరాజైనాడు. రాజులానాడు కవులకు సంపూర్ణ స్వేచ్ఛ ఇచ్చేవారు;

—కాలమ్ 10 వ పేజీలో




పొటాష్‌తో వాడితే యూరియా నుంచి అత్యధిక లాభాలు సాధించవచ్చు. అందువల్ల మీకు లభ్యమయే యూరియాతో పొటాష్ కలిపి వాడి పంటలనుంచి ఎక్కువ దిగుబడులు పొందవచ్చును.

పొటాష్‌ను యూరియాతో కలిపి వాడితే ● శ్రేష్ఠమైన పంట-ఎక్కువ దిగుబడులు ● మృదువైన దూదినిండిన ప్రత్తి కాయలు ఒకేసారి పగులును ● నాణ్యమైన పొడుగు పింజ కలిగి దృఢమైన దూదివచ్చును; మార్కెటులో ఎక్కువ ధర, ఎక్కువ లాభాలు వచ్చును ● పంట నీటిఎద్దడి తట్టుకొని, రోగనిరోధక శక్తి పెంపొందును.

వాడండి! యూరియా+
**పొటాష్** దఫదఫాలుగా,
- ప్రతి పంటకు దుక్కిలోను, పంటపైనా. సాధించండి అధిక లాభాలు.

IPSA
ఇండియన్ పొటాష్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు : 8/9 తంబుచెట్టి వీధి, మద్రాసు-1. బ్రాంచి ఆఫీసు : దక్షిణ మండల ఆఫీసు, మద్రాసు.

IPCM-27TEL

# కొత్త చిత్రాలు

## పెళ్ళి తర్వాత 'స్వర్గం - నరకం!'

పెళ్ళి తర్వాత జీవితం స్వర్గమా, నరకమా తేలిపోతుంది. అందుకే రాబోలు 'రాధమ్మ పెళ్ళి' చిత్రం తర్వాత నిర్మాతలు 'స్వర్గం - నరకం' రూపొందించబో తున్నారు. దీనికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వగైరా బృహద్బాధ్యతలన్ని

### చిత్రజగత్

దాసరి నారాయణరావు మోస్తున్నాడు. నారాయణరావు మంచి దర్శకుడు. కథ ఎక్కడ నడపాలో తెలిసిన దర్శకుడు. పైగా ప్రేక్షకుల నాకట్టుకునే మంత్రం తెలిసిన వాడున్నూ. ఆయన చిత్రాలన్నీ నీట్ గా వుంటాయి. 'స్వర్గం - నరకం' అందుకు భిన్నంగా వుండదని ఆశిద్దాం.

## భార్యవ్రాసిన కథ

దర్శకుడు పి. చంద్రశేఖరరెడ్డి కథల కోసం గాలింప నక్కర్లేదు. ఆయన సతీమణి శ్రీమతి లలిత రచయిత్రి. ఆమె రాసిన మంచి సెంటిమెంట్ కథ 'జన్మజన్మల బంధం.' దాన్ని 'వెంకట్ మణి పిక్చర్స్' వారు తెరకెక్కిస్తున్నారు. దర్శకత్వం చంద్రశేఖరరెడ్డి. మాటలు మహారథి, సంగీతం మహాదేవన్. కృష్ణ, వాణిశ్రీ, సత్యనారాయణ, గుమ్మడి, ప్రభావతి, రాజబాబు వగైరా షరా మామూలు నటవర్గమంతా వుంది. ఈస్ట్మన్ రంగుల్లో నిర్మించబడే ఈచిత్రం మంచి ప్రేమాయణంగా ప్రేక్షకులను ఆకర్షిస్తుందట.

## హీరోకథ

'మన తెలుగుచిత్రాల్లో హీరోలందరూ సాధారణంగా 'కథానాయకులే'! బి.ఎ. లో ఫస్టుక్లాసులో పాసవ్వడం, అందమైన అమ్మాయిని అలాగ్గా ప్రేమించడం, బాలసుబ్రహ్మణ్యంలాగా పాడుతూ, అలవు ఆయాసం ఎరగకుండా ఎంతదూరమైనా పరుగులెత్తడం, అడపాదడపా కొట్లాడడం, సందేశాలివ్వడం, చివరన పదిపదిహేనుమంది మొక్కల్లాంటి రౌడీలను ఒంటిచేత్తో సునాయాసంగా చిత్తు చేయడం - ఇవన్నీ సామాన్యుడికి చేతనయ్యే పనులు కావుకదా? హీరో అయినవాడే చెయ్యగలడు.

తారకరామావారు ఒక కథానాయకుణ్ణి ఎన్నుకొని అతని కథను తీస్తున్నారు. రామారావు హీరో. వాణిశ్రీ, భారతి, రమాప్రభ, శ్రీవిద్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజబాబు, రామలింగయ్య, టి. వరలక్ష్మి, పండరీబాయి ఇంకా చాలా మంది నటిస్తున్నారు. రచన బొల్లాగ్. సంగీతం మహదేవన్ దర్శకుడు యోగానంద్.

## తెలుగుచిత్రంలో రఫీ!

యావద్భారత దేశాన్ని రసడోలిక

—తరువ 10వ పేజీలో

ఎస్. నరసారావు రేహట్ (ఎం.పి.)

ప్రత్యగాత్మ, హేమాంబరధరరావు ఏమౌతారు?

★ అన్నదమ్ములు.

కె. బాలసుబ్రహ్మణ్యం సూళ్లూరుపేట

రామారావు, నాగేశ్వరరావు, గుమ్మడి వగైరాలు తర్వాత మన చిత్రపరిశ్రమ ఏమౌతుంది?

★ ఏమీ ఆగిపోదు. కాని నటనాస్థాయి తగ్గుతుంది.

డి. వి. సుబ్రహ్మణ్యం గూడూరు

'బంగారుకలలు'లో అల్లురామలింగయ్య పనిమనిషి రాజబాబు తమ్ముడా?

★ అవును.

ఆర్. సత్యనారాయణరావు నెల్లూరు

తన అనుమతిలేకుండా ప్రభ 'రాము-సోము'లో నటించినందుకు నిర్మాత గంగాధరరావు కోర్టుకు వెళ్ళింది నిజమేనా?

★ రాజీ జరిగింది. ఆ అమ్మాయి ఆ చిత్రంలో నటించటంలేదు.

# ప్రశ్నోత్తరావళి

టి. వి. శ్రీనివాసమూర్తి ముచ్చి

హిందీ 'సచ్చాఅద్మీ'లో రామారావు నటించారా?

★ కావచ్చు.

> ### ప్రశ్నలను....
> పాఠకులు ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలె
>
> **కొలను బ్రహ్మానందరావు**
>
> 7–నాగేశ్వరరావు రోడ్డు,
>
> టి నగర్ మద్రాసు-17

బి. దయాకరరెడ్డి ముచ్చి

బి. ఎ. సుబ్బారావు, ఆదుర్తి, మధుసూదనరావు మొదట ఎవరి వద్దయినా పనిచేశారా?

★ బి. ఎ. సుబ్బారావు శోభనాచల స్టూడియో చిత్రాలన్నింటికి పనిచేశారు. ఆదుర్తి ఎడిటరుగావుంటూ 'అమరసందేశం'తో దర్శకుడయ్యాడు. మధుసూదనరావు కె. యస్. ప్రకాశరావు, ఆదుర్తి దగ్గర పనిచేశాడు. రాజ్యలక్ష్మి ఎ. సుబ్బారావుకు అసిస్టెంట్.

ఎ. రాధామనోహరశర్మ కనిగిరి

'చదువు - సంస్కారం'లో నటిస్తున్న రంగనాథ్, రాణి, అనుపమ ఏ ప్రాంతీయులు?

★ రంగనాథ్ రాజమండ్రి వాస్తవ్యుడు. రాణి, అనుపమ మద్రాసులోనే వుంటున్నారు.

—తరువ 10వ పేజీలో

పాయిజర్

## అ(న)ర్థశాస్త్రం

'రసిక్'

అర్థశాస్త్రం
నాకెన్నటికీ అర్థంగానిశాస్త్రం
అవగింజలో అర్థభాగమైనా
నేనర్థంచేసుకోలేని శాస్త్రం
దాన్నిగూర్చి నాకు తెలిసినదల్లా-
ఈ ఇన్ ప్లేషన్లూ, అవల్యూయేషన్లూ,
ఈ ఫాక్టర్లూ, రేషన్లూ
ఈ స్మగ్లింగులూ, ఈ హోర్డింగులూ
ఈ నల్లధనాలూ, ఈ నల్లబజార్లూ
ఈ సైకెన్సూ, ఈ క్రైసిస్సూ
ఇవన్నీ.
అర్థశాస్త్ర వృక్షానికి
వివిధకాలాన పుట్టిన
శుష్కమైనటి పిందెలని!
అర్థశాస్త్రాన్ని రచించినవాణ్ణిగాక
అభ్యసించేవాడుకూడ
"కౌటిల్యం" వంటపట్టినవాడో
"చాణక్యం"లో తల పండినవాడో
అవుండాలని!
మానవజాతి మనుగడను
మట్టుపెట్టేందుకు
అర్థశాస్త్రమే
తగిన అస్త్రమూ, శస్త్రమూ అని.



# ఇర్రిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రులు

(6వ పేజీ తరువాయి)

శ్రీ ఆర్. వి. ఆర్. గండిపాలెంకు సంబంధించి చాలా ఆశావహంగా చెప్పారు. 10 వేల ఎకరాలను సస్యశ్యామలంచేసే గండిపాలెంకు ఒకటిన్నరకోట్ల రూపాయలు కావాలని అంచనావేశారు; అది ఐదవ ప్రణాళికలో పూర్తిఅవుతుంది. రక్షిత మంచినీటి సరఫరా పథకాలు ఎల్.ఐ.సి. నిధి సహాయంతో పూర్తిచేయబడ్తాయి. లిఫ్టు ఇరిగేషన్ పథకాలకు ఒకటిన్నరకోటి కేటాయించబడింది. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి 210 కోట్లు కేటాయించబడ్డాయి; అందులో ఉదయగిరిలాంటి టీకాకోనలకు ప్రాధాన్యమివ్వబడ్తుంది- అన్నారు ఆర్. వి. ఆర్.

చీఫ్ ఇంజనీరు శ్రీ జె. ఎ. మూర్తి ఉదయగిరీయులే! ఆయన తాతముత్తాతలు ఉదయగిరిలోనివసించారట. ఆ అభిమానం ఆయన మాటల్లో వ్యక్తమైంది. గండిపాలెం పని ఈ సంవత్సరం ప్రారంభించడానికి లక్షరూపాయలు మంజూరు అయ్యిందట. స్పిల్ ఓవర్ వర్కు వెంటనే పూర్తిచేస్తామని ఆయనన్నారు. 21 ఇరిగేషన్ పథకాలకు 70 లక్షల రూపాయలు ఖర్చుచేయబోతున్నామన్నారు.

సమితి శాసనసభ్యుడు శ్రీ ధనెంకుల నరసింహం, సర్పంచ్ శ్రీ అబ్దుల్‌ఖాదర్ వగైరాలుకూడా ప్రసంగించారు. మొత్తం మీద గండిపాలెంకు మంచిరోజులు రాబోతున్నాయన్న అభిప్రాయం ఏర్పడింది-ఈ సభవల్ల. చూద్దాం మరి!

30 తేది శ్రీ ఆర్. వి. ఆర్. కనిగిరి రిజర్వాయర్ ఇరిగేషన్ సభలో పాల్గొన్నారు. సోమశిల 1975 లో తప్పక ప్రారంభింపబడ్తుందని బల్లగుద్ది చెప్పారాయన. సంగం చెక్ నీటి పారుదల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తెస్తానన్నారు. మెయిన్ కెనాల్ వగైరాలు రిపేర్లకు నిధులు మంజూరయ్యేట్లు చూస్తానన్నారు. శ్రీ మేగోటి అధ్యక్షించారు. బుచ్చి సమితిరాజా మేనకూరు బాలకృష్ణారెడ్డి తదితరులు వైరేపుకాల్వమీద బ్రిడ్జికట్టడానికి, దగదర్తి - రాచర్లపాడు స్కీము క్రింద రిజర్వాయరునుంచి చెరువులకు సక్రమంగా నీళ్ళ సరఫరా కావడానికి సహకరించవల్సిందిగా కోరారు.

" " "

ఇక మరొకమంత్రి ముచ్చట్లకు పోదాం- మీడియం ఇరిగేషన్ మంత్రి శ్రీ వానిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు 28 తేది గూడూరు తాలూకా పోతుపాలెం, తిక్కవరం పంపింగ్ స్కీములను ప్రారంభించారు. పోతుపాలెం స్కీముకు దాదాపు 2 లక్షలైందట. పెన్న ఏరునుండి మోటార్లతో పోతుపాలెం, ఎర్రగుంట చెరువులకు నీరు సరఫరాచేసే స్కీము ఇది. ఇప్పటి 143 ఎకరాలేగాక, అదనంగా మరొక 325 ఎకరాలుకూడా సాగులోకి వస్తాయి దీనివల్ల.

తిక్కవరం స్కీము ఇంకాస్త పెద్దది. ఖర్చు 3 లక్షలా 30 వేలు. ఉప్పుటేరును తిప్పగుంటపాలెంవద్ద అడ్డుకట్టకట్టి, అందులోకి ప్రవహించే పంబలేరి నీటిని కాల్వల్లోకి మళ్ళిస్తుంది. పెద్దచెట్టిగుంట, తిక్కవరం చెరువులకు సమృద్ధిగా నీరు సరఫరా అవుతుంది. ప్రస్తుతపు 414 ఎకరాలతో పాటు, కొత్తగా 727 ఎకరాలు సాగవుతాయి.

ఈ రెండుపథకాలను మంత్రిగారు ప్రారంభోత్సవంచేశారు; శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి రెండుసభలకూ అధ్యక్షించారు. మంత్రిగారు-రాష్ట్రంలో ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్థాపించి, రెండు కోట్ల మూలధనంతో దాన్నొక స్వయంపాలక సంస్థగా రూపొందించబోతున్నామని, అది వ్యాపారపద్ధతిలో లిఫ్టుఇరిగేషను, చిన్న నీటిపారుదల పథకాలు చేపడ్తుందని అన్నారు.

గూడూరు తాలూకాల్లో భూమిసేకరణలో అలస్యం కావటంవల్ల అనేక నీటిపారుదల పథకాలు నిల్చిపోయి వున్నాయని, కొన్ని ఇన్వెస్టిగేషన్ దశలోనే ఆగిపోయాయని అన్నిటినీ త్వరగాపూర్తి చేయించాలని మంత్రిగార్ని అర్థించారు. కోట సమితిరాజా శ్రీ ఎన్. సి. వగైరాలు ఉపన్యసించారు.

" " "

విద్యుత్ మంత్రి శ్రీ బి. రాజారాం 3 తేది వచ్చారు. ఆయన కార్యక్రమం కూడా కోట పొదరుల యాజమాన్యాన్నే నడిపింది. కోట-సమితి-చింతవరం మినిక్లస్టర్ స్కీముక్రింద ఎనిమిది గ్రామాలకు విద్యుదీకరణచేసే పథకానికి మంత్రిగారు 3 తేది తిక్కవరంలో ప్రారంభోత్సవం జరిపారు. శ్రీనివాసులురెడ్డి అధ్యక్షించారు.

మినిక్లస్టర్ స్కీముక్రింద చింతవరం, తిక్కవరం, బల్లవోలు, అన్నంబాక, అంకులపాటూరు, విరూరు, మోమిడి, ఉత్తరావారిపాలెం గ్రామాలకు 7 లక్షలా 60 వేలతో కరెంటు ప్రసాదింపబడ్తుందని ఎలక్ట్రిసిటీ ఇ. ఇ. శ్రీ ఆర్. వి. నాయుడు తెలియజేశారు.

మంత్రి శ్రీ రాజారాం- ఐదవ ప్రణాళికలో 413 కోట్లు విద్యుద్విస్తరణకు వినియోగిస్తామని, 2246 మెగావాట్ల విద్యుచ్ఛక్తి లక్ష్యంగా పెంచుకున్నామని, అది పూర్తయ్యేసరికి రాష్ట్రంలో 85 శాతం గ్రామాలకు కరెంటు సరఫరా జరుగుతుందని అన్నారు. ఇంకెలు బాగానే వున్నాయి; కానీ కరెంటుతో రైతులు పడుతున్న బాధలమాటేమిటి? ఇన్ని గ్రామాలకిచ్చాం, అన్ని గ్రామాలకివ్వబోతున్నామంటారు; ఉన్న గ్రామాలలో కరెంటు ఎలా తెల్లవార్తుందో విచారించే నాధుడున్నాడా?

శ్రీ ఎన్. సి. తన సమితిలో మంచినీటి పథకాలు ఒక పద్ధతి ప్రకారం అమలు చేసి, నీటికొరత తీర్చాలని కోరారు.

తర్వాత చింతవరంలో సభ. మంత్రిగారు ఆర్నెల్లలో ఒక్క సెంటు భూమికూడా మిగలనివ్వకుండా, అంతా పేదవారికి పంచిపెట్టేస్తాం పొమ్మన్నారు.

కోటలో పెద్ద ఉత్సవం చేశారు. 14వేల ఖర్చుతో గిరిజన కాలనీలో కట్టినపాకలను మంత్రిగారు రిబ్బను కత్తిరించారు. సమితి కార్యాలయంలో శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. సూతలి, కోట గిరిజనులకు తలా ఒకజత ఎద్దులు, రెండుజతల దున్నపోతులు మంత్రిగారిద్వారా. కిస్తు రివిజన్ యిచ్చినరోట, బావులు ఎండిపోయిన ప్రాంతాల్లో కరెంటు మినిమం చార్జీలు వసూలు చేయకుండా రైతును ఆదుకోవలసిందిగా ఎన్. సి. కోరారు.

కోట కార్యక్రమాలు పూర్తిచేసుకొని రాత్రికి మంత్రిగారు నెల్లూరు చేరారు. 4 తేది ఉదయం స్పిన్నింగ్ మిల్లులో 'మ్యాక్సైమ్' ఆఫీసు భవనానికి ప్రారంభోత్సవంచేసి, బఫ్, నిప్పో ఫ్యాక్టరీలు సందర్శించి, థర్మల్‌స్టేషన్ ఉద్యోగులను పరామర్శించి మధ్యాహ్నం నెల్లూరు వదిలారు మంత్రిగారు.

## మేము - మీరు

(2వ పేజీ తరువాయి)

లకు ఆస్తి కేటాయింపైనా జరగాలి.

భూసంస్కరణమాత్రం సంస్కరించి పట్టి బాస్తులను, నల్లధనాన్ని విస్మరించిడిగా వదిలేయడం మరీ అన్యాయం. ఈ అంశాలన్నీ సమగ్రంగా ఆలోచించి, రైతుమీద గొడ్డలి వేటు వేయకుండా భూసంస్కరణలు జరిపితే అది నిజమైన సోషలిజం అనిపించుకుంటుంది.

ఇస్కపాళెం —డి. రాధాకృష్ణారెడ్డి


బస్సు, లారీ, కారు, ట్రాక్టరు,

యజమానులు, ప్రయాణీకులు మెచ్చుకునేవి!


## ఎన్. టి. ఆర్. టైర్సు

ఫోను నంబరు 887

క్రొత్త టైర్ల డీలర్లు మరియు పేర్గాంచిన రీట్రేడర్సు

15/16 సుబేదారుపేట - నెల్లూరు.

బరువులను సునాయాసంగా మోసేందుకు-
ఎక్కువకాలం మన్నికకు- ఎక్కువ మైలేజి వచ్చుటకు-
ఎగుడుదిగుడు రోడ్లపై తట్టుకోగల శక్తికి-
ప్రయాణాలు సాఫీగా, ఆహ్లాదంగా జరిగేందుకు-
10 సంవత్సరముల అనుభవంతో,
శాస్త్రీయ పరిజ్ఞానంగల
ఎన్. టి. ఆర్. టైర్సు
వాడటంవల్లనే!



అన్నిరకములైన డిపార్టుమెంటులకు క్రొత్తటైర్లను, రీటుటను చేసిన క్రొత్తటైర్లను అప్రూవ్డ్ ధరలకు యివ్వబడును.

N. T. R. TYRES, NELLORE (A. P.)


Edited Printed and Published by N. Sree Ramamoorthy at The Zamin Ryot Press, 170, Thippirajuvari Street, Nellore A. P.